నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023
ADILABAD
పేజీలు : 8
PAGES

.. మధ్యపేజీలో

# యాసంగికి ధోకా లేదిక..

## ప్రాజెక్టులు, చెరువుల్లో పుష్కలంగా జలం

- 1,73,650 ఎకరాల్లో సాగుకు నీరు
- ఈ ఏడాది భారీ వర్షాలతో నిండుకుండలా జలాశయాలు
- కడెం ప్రాజెక్టు ద్వారా 65 వేల ఎకరాలకు..
- చెరువుల ద్వారా పూర్తిస్థాయి ఆయకట్టుకు అందించే అవకాశం



పూర్తి నీటిమట్టంతో నిండు కుండను తలపిస్తున్న కడెం ప్రాజెక్టు

నీటితో కళకళలాడుతున్న బావాపూర్ చెరువు

**నిర్మల్ జిల్లాలో యాసంగి** సీజన్‌కు సంబంధించి ఆయా పంటల సాగుకు అవసరమైన నీరందించేలా జిల్లా నీటి పారుదల శాఖ సిద్ధంగా ఉంది. ఏటా ఈ సమయంలో రైతాంగం ఆరుతడి పంటల సాగుకే మొగ్గు చూపుతున్నది. అయితే ఈ సారి భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులు, చెరువులు జలకళను సంతరించుకోగా, 1,73,650 ఎకరాల్లో ఆయా పంటలకు సకాలంలో నీరందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. అత్యధికంగా కడెం ప్రాజెక్టు కింద 65 వేల ఎకరాలతో పాటు 734 చెరువుల ద్వారా పూర్తి స్థాయి ఆయకట్టుకు నీరందనున్నది. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో ఏటా కంటే పంటల సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశమున్నది. - నిర్మల్, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ)



మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ భవనం

.. మధ్యపేజీలో

# ఔట్‌సోర్సింగ్ పేరిట మోసం

## కలెక్టరేట్ సాక్షిగా పెద్ద మొత్తంలో వసూళ్లు

- ఉద్యోగాలిచ్చి.. పర్మినెంట్ చేస్తామని ఒక్కొక్కరి వద్ద రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల దాకా..
- వెట్టిచాకిరీ చేయించుకొని వేతనాలు చెల్లించని ఏజెన్సీ
- కలెక్టర్‌కు.. ఆపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు
- చివరకు పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ
- ఎఫ్ఐఆర్ నమోదు.. ముగ్గురిపై కేసు
- జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసులో రిజిష్టరు కాని ఏజెన్సీ పేరు

నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసిన కాపీ



**మంచిర్యాల కలెక్టరేట్ సాక్షిగా** భారీ మోసం బయటపడింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పించి.. ఆ తర్వాత పర్మినెంట్ చేపిస్తామంటూ అక్షర ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ 40 మంది వద్ద పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడింది. ఒక్కొక్కరి వద్ద రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల దాకా దండుకొని.. తీరా పనిలో చేరాక జీతాలు ఇవ్వడంలేదంటూ బాధితులు ఏజెన్సీపై కలెక్టర్‌కు.. ఆపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో వివాదాస్పదమవుతున్నది. పైగా సదరు నిర్వాహకులు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ముందే తమను చంపేస్తామని బెదిరించారంటూ వారు పోలీస్‌స్టేషన్ మెట్లెక్కగా, ముగ్గురిపై కేసు నమోదు చేయడం కలకలం రేపుతున్నది. - మంచిర్యాల, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు

# వెనక్కి తగ్గని మెడికోలు

## రిమ్స్‌లో కొనసాగుతున్న జూడాల ఆందోళన

.. మధ్యపేజీలో

- రెండో రోజూ విధులు, తరగతుల బహిష్కరణ
- డైరెక్టర్‌పై చర్యలకు డిమాండ్
- విచారణ జరిపిన కమిటీ సభ్యులు
- నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని ప్రకటన

# ఆశ్రమాల్లో చన్నీటి స్నానం

.. మధ్యపేజీలో

## గిరిజన పాఠశాలల్లో పనిచేయని సోలార్ హీటర్లు



ఆశ్రమ పాఠశాలలో పనిచేయని సోలార్ హీటర్

- ఒక్కోచోట రూ. 3 లక్షలతో ఏర్పాటు
- చేతి పంపులు, నీటి ట్యాంకుల వద్ద విద్యార్థుల అవస్థలు
- తీవ్రమైన చలితో అనారోగ్యం
- సమస్య పరిష్కరించాలని వేడుకోలు

**ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలతో** పాటు కస్తూర్బా విద్యార్థులకు చన్నీటి స్నానాలు తప్పడం లేదు. ఆయా చోట్ల సోలార్ హీటర్లు ఏర్పాటు చేయగా, అవి పనిచేయకపోవడంతో చేతి పంపులు, నీటి ట్యాంకులను ఆశ్రయిస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో తరగతులకు హాజరుకావాలనే ఉద్దేశంతో తప్పనిసరి పరిస్థితుల్లో తీవ్రమైన చలిలో స్నానాలు చేస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్ (నమస్తే తెలంగాణ)/కెరమెరి, డిసెంబర్ 15